# ఆంధ్ర విశ్వ విద్యాలయం(ANDHRA UNIVERSITY)

## B.A., B.Com., B.Sc., (CBCS) Degree Examinations

## Semester-1 general Telugu(సాహితీవసంతం)

## (2025-26 Admitted Batch)

Time-3 Hrs                                        Max marks-70

---

## విభాగము-అ

I.ఈ క్రింది ప్రశ్నలలో ఏవైనా 5 ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

(5x 4=20)

1.క్రింది పద్యాలలో ఏదైనా ఒక పద్యాన్ని పాదభంగం లేకుండా

పూరించండి .

1.విద్య నిగూఢ ....................................మర్త్యుడే ?.

2. ఒకచో నేలను .................................... మదిన్ .

2. క్రింది వానిలో ఒక పద్యానికి భావం రాయండి.

1. సమరము నిష్కారణపై

రమునం బాటిల్లె  నెల్ల రాజులు భరతో

త్తములును మడిసిరి  విడు కో

పము ; దీర్ఘక్రోధు(డైనపతి కీడొందున్.

2. నిక్కమైన మంచి నీల మొక్కటి చాలు

తళుకు బెళుకు రాళ్లు తట్టడేల?

చదువ పద్య మరయ చాలదా ఒక్కటి ?

విశ్వదాభిరామ వినురవేమ!

3. ఈ క్రింది వానిలో ఒకరి కవిపరిచయం రాయండి.

1. జాషువా          2. రావిశాస్త్రి

4. అమ్మ లోకం గుర్తించని విద్యావేత్త వ్యాఖ్యానించండి.

5. గ్రామీణ ప్రాంతాలలో గతంలో ఎలాంటి వినోద కార్యక్రమాలు ఉండేవి?

6. "కెమిస్ట్రీ ఆఫ్ టియర్స్" కవిత శీర్షికలోని ఔచిత్యాన్ని తెలపండి.

7. సరైన సమాధానాన్ని గుర్తించి జవాబు పత్రంలో రాయండి.

1. నరేంద్రుడు సంధి గుర్తించండి.

1. సవర్ణదీర్ఘ సంధి       2. గుణ సంధి

3. వృద్ధి సంధి            4. యణాదేశ సంధి

2. శాల్యోదనం సంధి విడదీయండి.

1. శాలి+ఓదనం 2. శాల్య+ఓదనం

3.శాల్యో+ఉదనం 4.శాలి+ఉదనం

3. జీతమిచ్చి సంధి గుర్తించండి.

1. అకార సంధి 2. ఇకార సంధి

3. ఉకార సంధి 4. త్రికసంధి

4. ఆ,ఈ,ఏ లుని ఏమని పిలుస్తారు?

1. గుణాలు 2. వృద్ధులు

3. ప్రాతాదులు 4. త్రికములు.

8. సరైన సమాధానాన్ని గుర్తించి జవాబు పత్రంలో రాయండి.

1. "సాహితీగంగ" సమాసం పేరు

1. ద్వంద్వ సమాసం 2. ద్విగు సమాసం

3. బహువ్రీహి సమాసం 4. రూపక సమాసం.

2. " దీర్ఘ క్రోధం" సమాసం పేరు

1. విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం

2. ద్విగు సమాసం 3. ద్వంద్వ సమాసం 4. రూపక సమాసం

3. క్రింది వానిలో ద్వంద్వ సమాసానికి ఉదాహరణ

1. అనిష్టము 2. భరత వంశము

3. అజాతశత్రువు 4. మదగర్వంబులు

4. "సంక్షేమ శాఖ" విగ్రహ వాక్యం

1. సంక్షేమము యొక్క శాఖ. 2. సంక్షేమము కొరకు శాఖ

3. సంక్షేమము ఐన శాఖ 4. సంక్షేమము, శాఖ

## విభాగము-ఆ

II. ప్రతి విభాగం నుండి ఒక్కొక్క ప్రశ్నకు జవాబు రాయండి.

(5X10=50)

1.అమరనదీ తనూభవు(డు నస్త్రగురుండును కర్ణు(డుం బరా
క్రమమహనీయు లావహధురంధరు లట్టిర తక్కు(గల్గు భూ
రమణులు బంధుమిత్రులు దురంబున నందఱ( బాండునందనుల్
సమయ(గ( జేసి రట్లు భుజశక్తియు దైవబలంబు నెక్కుడై.

2.ఆడిన మాట తప్పను, మహాత్ముని చెప్పులజాడలోన కా
లాడ చరించెదన్, ప్రజల కన్నము బెట్టెద, వర్ణభేధపుం
జీడ నణంచెదన్, గటికిచీకటి వాపెద, వెట్టి నమ్మకా

లూడని బాడ హస్తమున నూనెద శాత కళాకుఠారమున్

2. కృపాచార్యుడు, దుర్యోధనునికి చేసిన హితోపదేశాన్ని తెల్పండి.

(లేదా)

రాజు - కవి గురించి జాషువా భావనలు ఏమిటి?

3. శతక లక్షణాలను తెలిపి ఆణిముత్యాలలోని కవులను పరిచయం చేయండి.

(లేదా)

ఆణిముత్యాలలోని పద్యాల ఆధారంగా పది సూక్తులు రాయండి.

4. రక్తం కన్నా కన్నీళ్లే గొప్పవని కవి ఎట్లా నిర్ధారణ చేస్తున్నాడు?

(లేదా)

అమ్మని, బొగ్గులపొయ్యిని కవయిత్రి సమన్వయం చేసిన తీరు తెలపండి.

5. మాయ కథను విశ్లేషించండి.

(లేదా)

"కాశెవ్వ" బోగాతం లో సహానుభూతి పొందిన విధానం తెలపండి.

-------&-------